
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 94 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం | 31.07.2025





కొనసాగుతున్న

## రిలే దీక్ష

- గానుగుపహాడ్, చీటకొడూరు బ్రిడ్జీలు వెంటనే నిర్మించాలి

3 పేజీ



# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదగిరి గుట్ట, మన చౌరాస్తా :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రత కార్డులను జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునే వారని, ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో సన్న బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లయిన, పిల్లలు పుట్టిన వారిని రేషన్ కార్డులు చేర్చాలంటే అనుమతించలేదని ఈ ప్రభుత్వం వచ్చినాక రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


యూరియా కొరత సృష్టిస్తే

## కఠిన చర్యలు

- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో సెలవులు ఇవ్వద్దు
- మెడికల్ ఆఫీసర్‌కు మెమో
- చిల్పూర్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆకస్మిక తనిఖీలు

2 లో





## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

3 లో

బీసీ రిజర్వేషన్లకు

## బీజేపీ వ్యతిరేకం

- సీపీఎం రాష్ట్ర నేత స్కైలాబ్ బాబు



3 లో


wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# 'చేయూత' సమస్యలను పరిష్కరిస్తాం..

- ఇందిరమ్మ ఇండ్లు మొదలు పెట్టాలి...
- మున్సిపల్ కార్యకలాపాలు విస్తృత పరచాలి
- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా : చేయూత పెన్షన్లలో వస్తున్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీలో పర్యటించి చేయూత పెన్షన్లలో సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చేపడుతున్న కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి మున్సిపల్ కార్యకలాపాలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలన్నారు. లబ్ధిదారులు మహిళా సంఘాల్లో సభ్యులను ఇండ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. చేయూత పెన్షన్ లబ్ధిదారులు ఆందోళన చెందరాదన్నారు. పెన్షన్లలో ని వస్తున్న సాంకేతిక సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ ఆదాయం పెంచేందుకు ప్రణాళిక పరంగా ముందుకు వెళ్లాలన్నారు. పారిశుద్ధ్య పనులు చేపడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# యూరియా కొరత సృష్టిస్తే సహించం

- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో సెలవులు ఇవ్వద్దు
- మెడికల్ ఆఫీసర్‌కు మెమో
- చిల్పూర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించిన.. అధిక ధరలకు యూరియాను అమ్మిన.. సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ చిల్పూర్ మండలంలో పలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా చిన్న పెండ్యాలలో పలు ఫర్టిలైజర్ షాపులను సందర్శించి యూరియా స్టాక్ ను పరిశీలించారు. రోజు వారీగా స్టాకు వివరాలు బోర్డుపైన ప్రదర్శించాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరతలేదని, ఎవరైనా కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా తమ స్టాక్ బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల కొరత ఎవ్వరు సృష్టించకుండా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ కి వెళ్లిన కలెక్టర్ మెనూ ప్రకారం వంటలు చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ముందుగా మధ్యాహ్నం భోజన గురించి విద్యార్థులను అడుగుతూ మెనూ ప్రకారం పెడుతున్నారా.. ఏమైనా ఇబ్బంది ఉందా.. అందరూ బాగా తింటున్నారా.. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి అని విద్యార్థులను అడి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతోఎప్పటికప్పుడు మాట్లాడుతూ.. వాళ్లు ఏ సబ్జెక్టులైతే వీక్ గా ఉంటారో ఆ సబ్జెక్టు పైన అదనపు తరగతులను నిర్వహించాలన్నారు. స్పోకెన్ ఇంగ్లిష్ క్లాస్ కోసం ప్రత్యేక కార్యాచరణ తయారు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం మల్కాపూర్ పీహెచ్‌సీని కలెక్టర్ సందర్శించి సీజనల్ వ్యాధుల మీద తీసుకుంటున్న చర్యల గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు.



మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, పరీక్షలు పెరగాలని వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం ఉంటేనే సిబ్బంది కి సెలవు మంజూరు చేయాలన్నారు. ఒకే రోజు ఐదుగురు సిబ్బందికి సెలవులు మంజూరు చేసిన మెడికల్ ఆఫీసర్ మీద కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే ఆ అధికారికి మెమో ఇవ్వాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. టీబీ స్క్రీనింగ్ బాగా జరుగుతుందని క్యాంపులు ఇంకా ఎక్కువ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇసుక, మొరం ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు. ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మేస్త్రిలతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. చివరగా.. రాజవరంలోని ప్రైమరీ పాఠశాలను, ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. కార్యక్రమం లో వ్యవసాయ, విద్య, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.







## 12న విద్యాసంస్థల బంద్

**చేర్యాల, మన చౌరాస్తా:** రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆగస్టు 12న నాలుగు మండలాల్లో విద్యాసంస్థల బంద్ కు పిలుపునిస్తున్నట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ తెలిపారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలో జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక, ఆకాంక్షను నెరవేర్చడం కోసం సాగే చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములై చేర్యాలకు పూర్వ వైభవాన్ని సాధించి రానున్న భవిష్యత్తు తరాలకు చేర్యాల ప్రాంతం యొక్క ఔన్నత్యం, సామాజిక, రాజకీయ నేపథ్యం, పరిపాలన యొక్క గొప్పతనాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తూ మనసారా ఆస్వాదించడానికి ప్రజలంతా కృషి చేయాలని కోరారు . ఈ బంద్ కు నాలుగు మండలాల్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు, యజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిలుపును ప్రజల పిలుపుగా భావించి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, పిల్లి చంద్రం, కత్తుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న రిలే దీక్ష


**జనగామ, మన చౌరాస్తా :** జనగామ కలెక్టరేట్ కార్యాలయం వద్ద గానుగుపహాడ్, చిటకోడూరు వంతెనలు నిర్మించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్ష లు బుధవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం,అధికారులు గానుగుపహాడ్ వంతెన కు చేసిన పనులకు బిల్లు చెల్లించాలని లేదంటే అగ్రిమెంట్ ప్రకారం తొమ్మిది నెలలలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్ మాదిగ, జేరిపోతుల శ్యామ్, పులి పవన్, దడిగే సందీప్, సలేంద్ర కొమురయ్య, ఐలెను, నర్సింహులు, ఉమకాంత్, రమేష్, కిరణ్, రఘు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్**



**జనగామ, మన చౌరాస్తా :** అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం జనగామ పట్టణంలోని 14, 15వ వార్డులలో ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పేద ప్రజలు ఏ మతమైన, ఏ పార్టీ అయినా అర్హులైనా ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు. అనంతరం స్థానిక 2వ వార్డులో ప్రభుత్వం నుంచి విడుదలైన మొదటి బిల్లు ఒక లక్ష రూపాయలను వారికి అందించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ గాదెపాక రాంచందర్, వివిధ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజమ్, మల్లోజు గిరి, సంజీవ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్, సిద్ధం శివ, వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గుగిళ్ల శ్రీధర్, రామగల్ల అభినయ, రాజు, అరవింద్ పాల్గొన్నారు.





# బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ వ్యతిరేకం

- **సీపీఎం రాష్ట్ర నేత స్కైలాబ్ బాబు**




**చేర్యాల, మన చౌరాస్తా :** 42 శాతం బీసీ బిల్లుకు బీజేపీ మోకాలు అడ్డుతుందని, బీసీ ప్రధాన మంత్రి అని ప్రగల్భాలు పలికే బీజేపీ ఎందుకు పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం లేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.స్కైలాబ్ బాబు ప్రశ్నించారు. బుధవారం సిద్దిపేట జిల్లా చేర్యాల, మద్దూర్, కొంరవెల్లి, ధూల్మిట్ట మండలాల రాజకీయ శిక్షణ తరగతులకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ విద్వేషాలు రెచ్చగొట్టి మతాలు, కులాల మధ్య సృష్టిస్తూ ప్రజల ఐక్యతను విడదీసి దేశ ఐక్యతను దెబ్బ తీస్తున్నారని ఆరోపించారు. బీసీ బిల్లు విషయంలో బీజేపీ బలహీన వర్గాలకు బద్ధ శత్రువుగా వ్యవహరిస్తుందని, బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతాంగానికి యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర విద్వేశపూరితమైన మాటలతో, సమస్యలు పరిష్కారం చేయకుండా, యూరియా కొరత తీర్చకుండా యూరియా సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరతను సృష్టించి లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటంతో నానా ఇబ్బందులు పడుతిన్నారన్నారు.

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సర్వేలు యాత్రలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడురీ రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి, అత్తిలి శారద, దాసరి ప్రశాంత్, జాలిగాపు శిరీష, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల పార్టీ కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల పార్టీ కార్యదర్శి పోతిరెడ్డి రాజు నాయకులు తేలు ఇస్తారీ, బక్కిలి బాల కిషన్,పోలోజు శ్రీహరి, ఇపకాయల శోభ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జంగిటి జన్మదిన వేడుకలు



**బచ్చనపేట, మన చౌరాస్తా :** సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ జన్మదినోత్సవం సందర్భంగా జనగామ డీసీసీ అధ్యక్షుడు జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో విద్యనాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులకు కార్యకర్తలు, నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మీ అభిమానంతో కొమ్మూరి ప్రతాపరెడ్డి దీవెనలతో ముందుకు వెళ్తానని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య , గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, గాలి కృష్ణ, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, పిన్నింటి నారాయణరెడ్డి, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, చెరుకూరి శ్రీనివాస్, వేముల వెంకట్ గౌడ్ , వంచ వెంకటరెడ్డి, బడుకోలు శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ రెడ్డి, ఎండి గౌస్, అంబాల ఆగయ్యగౌడ్, కళ్లెం రమేష్, పస్తం పోశయ్య, సిరిపాటి రామదాస్, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు మహాత్మాచారి తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పోచంపల్లి రజిత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా జనగామలోని చంపక్ హిల్స్‌లోని కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంతో పాటు అతిథి వసతి గృహంలో అనాథ పిల్లలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం తన పుట్టినరోజు వేడుకలను వృద్ధులు, అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషమని ఆమె తెలిపారు. అవసరార్థులకు సహాయాన్ని అందించడంలో ఎల్లప్పుడు ముందుంటానని రజిత పేర్కొన్నారు.



# టీజీవీపీ ఆవిర్భావ వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామలోని ప్రభుత్వ మాత శిశు అరోగ్య కేంద్రం లో గర్భిణులు, చిన్న పిల్లలకు బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం ఆ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్ మాట్లాడుతూ టీజీవీపీ తెలంగాణ రాష్ట్ర అభ్యుదయ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల ఆకాంక్షలను ప్రతిభింబిస్తూ అవిర్భవించిన సంఘం అన్నారు. ఈ 13 సంవత్సరాల కాలంలో న్యాయం కోసం, విద్యా రంగ అభివృద్ధి కోసం, విద్యార్థి హక్కుల కోసం తిరుగులేని పోరాటం చేసి తన ప్రత్యేకతను నిలబెట్టుకుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షులు వేంపటి అజయ్, విజయ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.